

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,6 మే 2025

8 పేజీలు


# 2027కి పోలవరం ప్రాజెక్టు పూర్తి

**- పునరావాస కాలనీల్లో నాణ్యతా లోపాలుంటే కఠిన చర్యలు**

**- ఎంపి పుట్టా మహేష్ కుమార్**







**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం పునరావాస కాలనీల నిర్మాణంలో నాణ్యతా లోపాలుంటే ఉపేక్షించేది లేదని ఎంపి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ అధికారులను హెచ్చరించారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు పర్యటనకు వచ్చిన ఎంపిని రాజమహేంద్రవరం విమానాశ్రయం నుండి ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు స్వాగతం పలికి వెంట తీసుకు వచ్చారు. పోలవరం ప్రాజక్టు కార్యాలయానికి చేరుకున్న ఎంపికి కూటమి నేతలు స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలవరం ప్రాజక్టులో డ్యాం పరిశీలించిన ఎంపి ప్రాజెక్టు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐట్రస్ డ్యాం నిర్మాణం,డయాఫ్రంవాల్ నిర్మాణం పనుల పురోగతి గురించి సంబంధిత ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.ఆర్‌ఆండ్‌ఆర్ సమస్యల పరిష్కారం పూర్తిస్థాయిలో ఆర్‌అండ్‌ఆర్ భూసేకరణసమస్యల పరిష్కారానికి ఎంతవరకూ నిధులుఅవసరమవుతాయి అనేఅంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయ న్నారు. 2027 నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందన్నారు. టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణులు ప్రాజక్టు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పరిశీలిస్తున్నార న్నారు. పాలనలోకి వచ్చిన 11 నెలల - తరువాయి 2లో..

# అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయం

**- దివ్యాంగుల వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరించిన కలెక్టర్**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** అర్జీదారుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారిని గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు.ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 226 దరఖాస్తులు స్వీకరించారు.వివిధ ప్రతిభావంతులు, దివ్యాంగులు వద్దకు వేదిక పైనుంచి కిందికి వచ్చి కలెక్టర్ వెట్రిసెల్వి అర్జీలు స్వీకరించి, వారి సావధానంగా విని వాటి పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్‌వారితో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో అచ్యుతఅంబరీష్,డీఆర్‌డీఏ పీడీ అర్.విజయ రాజు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ - తరువాయి 2లో..

# రూపాయి ఖర్చు - ఒక్క క్షణం వృధా చేయవద్దు

**నేడు నిరాడంబరంగా నా పుట్టినరోజు వేడుకలు : మంత్రి 'నిమ్మల'**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తన పుట్టిన రోజును పురస్కరించుకొని ఒక్క రూపాయి ఖర్చు. ఒక్కక్షణంవృధాచేయవద్దని తెలిపారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా కూటమిశ్రేణులతో పాటు అధికారులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలకు ఈ సందేశాన్ని ఇచ్చారు.2014లో మొదట సారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు తన పుట్టినరోజుతో పాటు జనవరి 1నూతన సంవత్సరం రోజున అందుబాటులో ఉండడం లేదు. తన వద్దకు బొకేలు, కేకులు, స్వీట్లు,దండలు,పండ్లువంటివి తీసుకురావద్దని, శుభాకాంక్షలు తెలిపే ప్రకటనలు ఇవ్వవద్దని వీటికి కోసం డబ్బులు, సమయాన్ని వృధాచేయవద్దని పిలుపునిచ్చారు. అప్పటినుంచి ఇదే ఆనవాయితీగా వస్తుంది. ఈసారి మంత్రి హోదాలో ఉన్నప్పటికీ ఆయన నిర్ణయంలో ఎటువంటి మార్పు లేదు.

# ప్రతి పిజిఆర్ఎస్ అర్జీకి నాణ్యమైన పరిష్కారం

**- అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం**





**భీమవరం,మేజర్‌న్యూస్:**జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంసోమవారం నిర్వహించి అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్‌ఓ మొగిలి వెంకటేశ్వర్లు 149 అర్జీలను సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించడం జరిగిందని అన్నారు. - తరువాయి 2లో..

# ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్న బెల్ట్ షాపులు !

- 3 పెగ్గులు - 6 గ్లాసులుగా వ్యాపారం ?
- 24 గంటలు అందుబాటులో మద్యం
- అదనపు ఫీజు రూ.50





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో తాగడానికి మంచి నీళ్లు దొరకటం కష్టం అవుతుంది కానీ మద్యం దొరకటం సునాయాసనం అని మద్యం వినియోగదారులు చెబుతున్నవైనం, కైకలూరు నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతుందని చెప్పినా తక్కువే అవుతుంది ఎందుకంటే ఏ వీధిలో చూసినా మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాప్‌కి ఫోన్ కొడితే ఇంటికి మద్యం డోర్‌డెలివరీఅవుతుంది. బైక్‌లు,ఆటోల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కైకలూరు మండలంలో పల్లె,పట్టణం అని తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ కనిపిస్తున్న బెల్టు షాపులే సాక్షాలుగా దర్శనమిస్తాయి.కూటమి నాయకులు అండదండలతో మూడు పెగ్గులు ఆరు గ్లాసులు గా వ్యాపారం వర్ధిల్లుతుంది. ప్రధానంగా కొల్లేరు గ్రామాలు మద్యం మత్తులో - తరువాయి 2లో..

# నకిలీ డాక్యుమెంట్లపై నాలుగు కోట్ల రుణం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**



మిగతా 2 లో..

# ఘనంగా టిడిపి నేత డా.దాసరి శ్యామ్ జన్మదిన వేడుకలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది,అఖిలభారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు జన్మదిన వేడుకలు అనేక చోట్ల ఘనంగా, వినూత్నంగా నిర్వహించారు. ముందుగా వేగవరం గ్రామంలో పెద్ద ఎత్తున టిడిపి నేతలు అభిమానులు కూడలిలో చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జంగారెడ్డిగూడెంలోని అమ్మ ప్రేమ స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు.అనంతరం కొత్తపల్లి దుబచర్ల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో కోతులకు ఆహారంగా అరటి పండ్లను అందించారు.అనంతరం శ్రీనివాసపురంలో, గుర్వాయిగూడెంలో టిడిపి శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న శేషుకి ఫోన్లో ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్,మద్దిపాటి వెంకట రాజు,జిల్లా అధ్యక్షుడు గన్ని ఆంజనేయులు,మాజీ మంత్రి పీతల సుజాత,మాజీ ఎమ్మెల్యే గంట మురళి,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు రాష్ట్ర స్థాయిలో ఉన్న అనేక మంది నాయకులు ముఖ్య నేతలు, జిల్లా,నియోజకవర్గ, మండలంలోని నేతలు కార్యకర్తలు ఫోన్ ద్వారా సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమాలలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబొయిన రామలింగేశ్వరరావు కుక్కల మాధవరావు,మండల బీసీసెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ నేతలు ఆలపాటి రాము, జనసేన జిల్లా కార్యదర్శి గురుజు ఉమా మహేశ్వరి, గొల్లమందల శ్రీనివాస్, సత్యనారాయణ,రాగాని శ్రీను, తడికల దావీదు, సత్తిబాబు, కృష్ణ, బండారు వెంకట్రావు, రొంపిలి శ్రీను,పెంటు సాహెబ్, అనిశెట్టి శ్రీనివాస్,నాగరాజు, నులకని చందు, స్వామి, వీరబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 2027కి పోలవరం ప్రాజెక్టు పూర్తి

మొదటిపేజి తరువాయి

కాలంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. అనంతరం పునరావాస కాలనీల నిర్మాణం ఎంత వరకూ వచ్చింది, ఎన్ని కాలనీల నిర్మాణం జరగవలసి ఉన్నది అనే విషయాలపై హౌసింగ్ అధికారులను ఎంపి అడిగి తెలుసుకున్నారు. పునరావాస కాలనీల నిర్మాణం విషయంలో నాణ్యతా ప్రమాణాలు విధిగా పాటించాలని, గతంలో నిర్మించిన కాలనీలలో వర్షపు నీటి లీకేజిల మరమ్మత్తుల విషయంలో నాణ్యతా పాటించి సమస్యలు లేకుండా చూడాలని లేని పక్షంలో సిఎం దృష్టికి తీసుకువెళ్ళి కఠిన చర్యలు తీసుకుం టామని అధికారులను హెచ్చరించారు.

పోలవరం మండలంలో ఆర్ అండ్ ఆర్ పరిహారాలకు సంబంధించి తమకు అందిన ఫిర్యాదులను వినతులను ఐటిడిఎ పిఒకి ఇతర అధికారులకు పంపడం జరిగిందని తమకు వాటిపై ఎలాంటి సమాచారం లేదన్నారు.ఆప్రశ్నకు సమాదానంగా ఐటిడిఎ పిఒ రాములు నాయక్, జంగారెడ్డి గూడెం ఆర్డీఒ ఎంవి రమణ మాట్లాడుతూ ఎస్ఎస్ డేటా ప్రకారం అందవలసిన పరిహారాలు అందించడం జరిగిందని కటాఫ్ డేట్ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారాలు అందజేయడం జరిగిందని అప్పటికి 18 సంవత్సరాలు నిండని వారికి గ్రామాలు ఖాళీ చేసేనాటికి 18సం. వత్సరాలు నిండాయని ఈవిషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. వారికి పరిహారాల చెల్లింపు తమ పరిధిలో లేదని, కేంద్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడు ఎంపి పుట్టా మహేష్ కుమార్ కృషి చేస్తున్నారన్నారు.ప్రతి నెలా ఒక రోజు ఎంపి పోలవరం పర్యటన చేసి సిఎంకి పనుల ప్రగతి వివరిస్తారన్నారు. నిర్వాసిత కుటుంబాలకు 6.50 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు.ఎంపి నిధుల నుండి రోడ్ల నిర్మాణం కోసం 30కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల ప్రజల్ని గుర్తించి పునరావాసాలకు తరలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, డిఎస్పీ ఎం వెంకటేశ్వరరావు,కూటమి నేతలు బొడ్డు కృష్ణ, గునపర్తి చిన్ని కొణతాల ప్రసాద్,పరిమి రాంబాబు, నునకాని రాంబాబు, పెద్దేహపు వీరవెంకట సత్యన్నారాయణ, ఎంపిడిఒ చెరుకూరి శ్రీనివాస్, తహశీల్దారు సాయిరాజు ఇంజనీరింగు అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పిజిఆర్ఎస్ అర్జీకి నాణ్యమైన పరిష్కారం

మొదటిపేజి తరువాయి

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలిసి అర్జీని సమర్పించుకునేందుకు పూర్తి అంగవైకల్యం కలిగిన బిడ్డను ఎత్తుకొని వచ్చిన దంపతులవద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి పాప అంగవైకల్యంపై ఆరా తీస్తూ దివ్యాంగుల పెన్షన్ వస్తుందా, ప్రతినెల ఎంత పెన్షన్ వస్తుంది, ఇప్పుడు ఏవిషయమై మీరు అర్జీని సమర్పించడానికి ఇక్కడికి వచ్చారు అనీ ప్రశ్నించగా మా బిడ్డ నూరు శాతం అంగవైకల్యంతో కదలలేని పరిస్థితుల్లో ఉన్నదని, దివ్యాంగుల పెన్షన్‌రూ.6 వేలు ప్రస్తుతం వస్తున్నదని, వీల్ చైర్‌కు, మంచానికే పరితమైన వారికి అందజేసే రూ.15 వేలు పెన్షన్ మంజూరుకు సిఫార్ చేయవల సిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది. ఈవిషయమై జిల్లాకలెక్టర్‌వెంటనే స్పందిస్తూ అర్హతకు కావలసిన ధ్రువపత్రాలను,బిడ్డవాస్తవ పరిస్థితులను పరిశీలించి రూ.15 వేలు మంజూరుకు ఆన్లైన్లో పొందుపరచాలని డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. అలాగే గణపవరం మండలం జల్లి కాకినాడ గ్రామానికి చెందిన మంజుల,ప్రసన్నకుమార్ తమ ఆస్తి వివాదాన్ని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోవడానికి వరండాలో వేచి ఉన్న సందర్భంలో కూడా జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్ళి సమస్యపై మాట్లాడుతూ మంజులచేతిలోని బిడ్డను చూసి చలించిపోయారు. బిడ్డ ఎదుగుదల లేకుండా భక్త చిక్కిపోయి ఇలా ఎందుకు అన్నాడు, బిడ్డ వయసు ఎంత, ఏమైనా అనారోగ్యం ఉన్నదా అని పలు ప్రశ్నలను అడగడం జరిగింది. బిడ్డ వయసు మూడు నెలలు అని, పుట్టిన దగ్గర నుండి సరైన పోషణ లేనట్లుగా ఉంటుందని బదులిచ్చారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను, హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ ను పిలిచి ఈ బిడ్డ ఎందుకు ఇలా ఉన్నారు, పోషకలేమితో బక్క చిక్కిపోయి ఇంత ఆనారోగ్యంగా ఉండడానికి కారణాలు ఏంటి అని ప్రశ్నిస్తూ, వెంటనే పిల్ల వైద్య నిపుణులకు చూపించి, తల్లి బిడ్డకు అంగన్వాడి కేంద్రం ద్వారా పౌష్టికాహారం అందించటంతో పాటుఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

**అర్జీలలో కొన్ని ఇలా –** పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన గునుపూడి జోగిరాజు తన పేరు మీద ఉన్న ఇంటిని నా కుమారుడికి రిజిస్టర్ చేయించానని, నా భార్య చనిపోయిన తర్వాత నా కుమారుడు తనను చూడటం లేదని, కావున తన ఇంటిని తిరిగి నా పేరన రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా అర్జీని సమర్పించారు. భీమవరం మండలం తుందుర్రు గ్రామానికి చెందిన చింతలపాటి సూర్య నారాయణ రాజు తనకు 3.5 ఎకరాల సాగుభూమి ఉందని, దానిని రొయ్యల చెరువుగా మార్చి రొయ్యలు సాగు చేసుకుంటున్నాని, నా చెరువు దగ్గరకు వెళ్లే దారికి అనుకుని పుంత రోడ్డు ఉందని, గ్రామానికి చెందిన పొత్తూరి వెంకటరాజు పుంత రోడ్డును అక్రమించుకుని తన భూమి కూడా కలుపుకున్నాడని తెలిపారు. భీమవరానికి చెందిన కొంబోతుల కస్తూరిబాయి అర్జీ సమర్పిస్తూ, నా ఇంటి కరెంటు వినియోగం 300 యూనిట్లు వచ్చిన కారణంగా నా వితంతు పెన్షన్ నిలుపుదల చేశారని,నా యందు దయ ఉంచి నా వితంతు పింఛను పునరుద్ధరించాలని కోరారు.భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామానికి చెందిన మందపల్లి వరలక్ష్మి అర్జీని సమర్పిస్తూ నా భర్త అబ్రహం 2023 సంవత్సరంలో చనిపోయారని, వారికి చర్మకారుల పింఛను వచ్చేదని నా భర్త చనిపోయిన నాటి నుండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాని దయవుంచి నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ డాక్యుమెంట్లపై

# నాలుగు కోట్ల రుణం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**నరసాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని వేముల దీవి పంచాయతీకి చెందిన తిరుమణి వడ్డికాసులుకు సంబంధించిన 19 ఎకరాల భూమి లీజుకు తీసుకున్నట్లు ఇద్దరు వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రుణం తీసుకున్నట్లు వడ్డీ కాసుల కుమారుడు నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదేభూమిపై ఓప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకునేం దుకు నాగరాజు వెళ్ళగా ఈ పొలంపై రుణం ఉన్నది. అని బ్యాంక్ అధికారులు చెప్పడంతో అవాక్కయ్యారు.సెంట్రల్‌బ్యాంక్‌కు వెళ్లి అధికారులను నిలదీశారు. నాలుగు కోట్ల 10 లక్షలు సెంట్రల్ బ్యాంకులో రుణం మాభూమిలీజుకు తీసుకున్నట్లు ఎలా ఇచ్చారని నిలదీశారు.తిరుమణి వడ్డీకాసులు 2020 సంవత్సరంలో మరణించారు. ఈ ఏడాది డిసెంబర్లో ఆయనకు చెందినభూమిపై ఇద్దరువ్యక్తులు రుణం తీసుకోవడంతో, చనిపోయిన మా తండ్రి లీజు పత్రాలు రాసిచ్చినట్లు ఎలా నమ్మారని నిలదీశారు. ఈ విషయం పోలీసులకు తెలవటంతో పట్టణ ఎస్ఐలు ముత్యాలరావు, జయలక్ష్మి బ్యాంకు దగ్గరికి చేరుకొని సమస్య తాత్కాలికముగా సర్దుబాటు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయం

మొదటిపేజి తరువాయి

కలెక్టర్ కె.భాస్కర్ వినతులు స్వీకరించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కాం వ్యవస్థ కార్యక్రమంలో అందినఅర్జీలకు సత్వరపరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**– అందిన అర్జీలు కొన్ని –** పెదవేగి మండలం న్యాయంపల్లి గ్రామానికి చెందిన కొమ్మిన వెంకటేశ్వరరావు తమ భూసమస్యపై అర్జీని అందజేసి పరిష్కారం తీసుకోవాలని కోరారు. ఏలూరు హనుమాన్ నగర్ కి చెందిన కుక్కర రమాదేవి అర్జీనిస్తూ తన భర్త నరసింహారావు ఆనారోగ్యంతో మరణించినందున తన జీవనోపాధి కోసం పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. భీమడోలు మండలం ఎం.ఎం.పురంకు చెందిన బుంగ చంద్రావు అర్జీనిస్తూ తన చేపల చెరువుకు సంబంధించి తనకు ఉన్న భూమి కన్నా తక్కువ ఆన్లైన్ లో నమోదు అయిందని ఈ విషయాన్ని పరిశీలించి మొత్తం భూమి ఆన్లైన్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలను కోరారు. కైకలూరు మండలం ఆలపాడు చెందిన సుందర కనకదుర్గ అర్జీనిస్తూ తమ భూమి అడంగల్ నందు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు పవర్‌పేటకు చెందిన పిల్ల హరి నారాయణ రావు అర్జీనిస్తూ దెందులూరు మండలం సోమవార్పడులో భీష్మ పూరి కాలనీలో తమ ఫ్లాట్ సర్వే చేసి అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్న

# బెల్ట్ షాపులు !

మొదటిపేజి తరువాయి

ముంచేస్తున్న బెల్ట్‌షాపుల దుకాణాలు ఏదైనా గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఉందో ? లేదో? తెలియదు కానీ బెల్ట్ షాపులు లేని గ్రామం లేదు? మండలంలో 25 గ్రామాలు ఉన్నవి,బెల్టు షాపులు అయితే ఏకంగా 30నుంచి40 బెల్ట్ షాపులు దర్శనం ఇస్తాయి, రాష్ట్రంలో ఒక్క బెల్టు దుకాణం కూడా లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు ప్రకటించినా ఆచరణలో ఎక్కడా అమలు కావడం లేదు. పలు చిల్లర దుకాణాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కిరాణా షాప్ కూల్ డ్రింక్ షాపుల్లో ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలు కొల్లేరు గ్రామాల్లో రాత్రి పగలుఅనే తేడాలేకుండా 24గంటల పాటు మద్యం అందుబాటులో ఉంటుంది.

చాలాచోట్ల బడ్డీ కొట్టు సైతం బార్లుగా మారిపోయాయి అర్ధరాత్రి వేళ సిటింగులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ధర కంటే అదనంగా 50 రూపాయలకు పెంచి విక్రయిస్తారు. డిమాండును బట్టి ఈ రేటు ఇంకా పెరుగుతుంది దీనిని బట్టి ఎవరైనా ఫిర్యాదు చేస్తారేమో అని భయం వారిలో ఏకోశానా లేదనేది అర్ధమవుతుంది.దీనిపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కొత్త బ్యారన్ల లైసెన్సులు మంజూరు చేయాలి

– మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : మేలురకం పొగాకుతో పాటు మధ్యరకం, నాసిరకం పొగాకును కూడా వేలం కేంద్రాలలో కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని వైసిపి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కొయ్యలగూడెం పొగాకు వేలం కేంద్రంను సందర్శించి, పొగాకు అమ్మకాలను పరిశీలించారు కేవలం ఉన్నత గ్రేడు పొగాకునే కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయని, దీనివల్ల రైతులకు మంచి ధర పలకడం లేదని ఆయన అన్నారు. గత ఏడాది పొగాకుకు లాభసాటి ధరలు లభించడం వల్ల వందలాదిమంది రైతులు ఉత్తర ప్రాంత తేలిక నేలల్లో పొగాకు బ్యారన్ లైసెన్సులు లేకపోయినా, ఈ ఏడాది పొగాకును పండించారని, ఆ పొగాకును క్యూరింగ్ చేయడానికి బ్యారన్లు లేక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నా రు. ఒక్కొక్క బ్యారన్‌కు రూ.2 లక్షలు అద్దె చెల్లించి, క్యూరింగ్ చేసుకుం టున్నారని ఆయన చెప్పారు. కొయ్యలగూడెం వేలం కేంద్రం పరిధిలో సుమారు 700 కొత్త బ్యారన్లకు లైసెన్సుల కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారని, ఎన్.ఎల్.ఎస్.ఏరియా పరిధిలోని మొత్తం 5 పొగాకు వేలం కేంద్రాల ప్రాంతంలో రెండువేల మంది రైతులు కొత్త బ్యారన్ల నిర్మాణం కోసం, అలాగే పొగాకు అమ్మకానికి లైసెన్సుల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన చెప్పారు. పొగాకు బోర్డు ఉన్నతాధికారుల తోను,రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడతానని చెప్పారు.తదనంతరం ఆయన పొగాకు రైతులతో సమావేశమయ్యారు. కొయ్యలగూడెం వేలం కేంద్రం పొగాకు రైతు సంఘ అధ్యక్షుడు కాకర్ల వివేకానంద, పొగాకు కొనుగోళ్లు గత ఏడాది మాదిరిగానే ప్రస్తుతం కూడా ఆశాజనకంగానే ఉన్నాయని వివరించారు. కొయ్యలగూడెం ఎం.పీ.పీ. గంజిమాల రామారావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు దాసరి విష్ణు, రాము, ఘంటా రమేష్, గొడ్డటి నాగేశ్వరరావు తదితరులు బాలరాజు వెంట ఉన్నారు.

## 6.78 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు

– పొగాకు బోర్డు ఆర్.ఎం. ప్రసాద్



కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ : ఈ ఏడాది పొగాకు కొనుగోళ్లు ప్రారంభమైననాటి నుండి ఉత్తర ప్రాంత తేలిక నేలలలో పండించిన పొగాకును ఐదు వేలం కేంద్రాలలో 6.78మిలియన్ కిలోల పొగాకు అమ్మకం జరిగినట్లు పొగాకు బోర్డు రాజమహేంద్రవరం ప్రాంతీయ మేనేజర్ ప్రసాద్ తెలిపారు. కొయ్యలగూడెంలోని పొగాకు వేలం కేంద్రంలో జరుగుతున్న పొగాకు అమ్మకాలను సోమవారం ఆయన పరిశీలించారు. గత ఏడాది ఇదే తేదీన ఒక గ్రేడుకు సంబంధించిన పొగాకు లభించిన ధర కంటే ఈ ఏడాది ఈ రోజు జరిగిన అమ్మకాలలో అదే రకం పొగాకుకు అధికధర లభించిందని,అందువల్ల ధరల విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం కర్ణాటక ప్రాంతంలో పొగాకు అమ్మకాలు ముగింపు దశలో ఉన్నాయని, అవి పూర్తికాగానే కొనుగోలు కంపెనీలు అన్నీ ఇక్కడకు వచ్చి, పొగాకు కొనుగోళ్లలో పాల్గొంటాయని ఆర్.ఎం. చెప్పారు.

పొగాకు కంపెనీలకు ఎగుమతి ఆర్డర్లు కూడా ఇంకా ఖరారు కాకపోవడం కూడా ధరలు పెరగకపోవడానికి ఒక కారణంగా భావించవలసి ఉంటుందని ఆయన అన్నారు. వేలం కేంద్రంలో అమ్మకాలను పరిశీలించిన అనంతరం ఆయనను రైతులు కలిసి, ధరలు మరింత పెంచి కొనేలా చూడాలని కోరారు. కొయ్యలగూడెం పొగాకు వేలం కేంద్రం రైతు సంఘ అధ్యక్షుడు కాకర్ల వివేకానంద ఆర్.ఎం. వెంట ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 10 ఫిర్యాదులు




తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో పురపాలకసంఘ కార్యాలయంలో ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు వచ్చిన గ్రీవెన్స్ సమాచారం టౌన్ ప్లానింగ్ -2, ఇంజనీరింగ్ -3,పబ్లిక్ హెల్త్-2,రెవెన్యూ-1, పింఛను కొరకు -2 మొత్తం 10 ఫిర్యాదులు అందినట్లు కమిషనర్ ఏసుబాబు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కమిషనర్, మునిసిపల్ ఇంజనీర్, అసిస్టెంట్ కమిషనర్, ఎంహెచ్‌ఓ, మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్న కూటమి ?





పెనుగొండ, మేజర్ న్యూస్: ఆ కాలనీలు గత ప్రభుత్వ జగన్ హయాంలో ఇచ్చి ఉండవచ్చు,అక్కడ నివసిస్తున్న ప్రజలు సామాన్యులు, రెక్కాడితే డొక్కాడని రోజువారి కూలీలు, నీడ కోసం సొంత ఇల్లు అంటూ ఉండాలని పోరాడి సాధించుకున్న కాలనీలు పట్ల కూటమి ప్రభుత్వం సీత కన్ను వేసింది. అధికారులకు పలుదపాలు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు మొర పెట్టుకున్నా కాలనీ ప్రజల పట్ల సవతి తల్లి ప్రేమతో ఉన్నారే తప్ప మౌలిక సదుపాయాలు కల్పితంలో ఎటువంటి కనికరం చూపించడం లేదని తెలుస్తోంది. ఇటీవల పెనుగొండ తాహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను లబ్ధిదారులు కలిసిన సందర్భంలో రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు లేక అల్లాడిపోతున్నామని వర్షాకాలం వస్తే కాలనీలలో నివసించడం కష్టమని తెలిపామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కె పాదుషా కాలనీ ప్రజలను ప్రజలను కలిసి పలకరించారు. ప్రభుత్వం ఇచ్చిన మునమర్రు రోడ్డు కాలనీలో ,అద్దెపుంతలో 10 నుండి 15 కుటుంబాలు కాపురం ఉంటున్నాయని వారికి రేషన్, గ్యాస్ వంటివి సరఫరా కావడం లేదని అధికారులు తక్షణం వారికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెనుగొండ మండల ప్రజా పరిషత్ అధికారి టి సూర్యనారాయణ మూర్తి గత పది రోజుల క్రితం ఆయా కాలనీలను పరిశీలించి రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ ఏమైంది అని ఎస్కె పాదుషా ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులతో మాట్లాడి తక్షణం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## మానవత ఆధ్వర్యంలో చలివేంద్రం



చింతలపూడి,మేజర్ న్యూస్ : చింతలపూడి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్ స్టాండ్‌లో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. స్థానిక ఆయిల్ మిల్, రైస్ మిల్ యజమానులు మాడా సత్యనారాయణ, మాడా శ్రీనివాస రావు ఆర్థిక సహాయంతో ఈ చలివేంద్రం నడప బడుతుందిఈ కార్యక్రమంలోడాక్టర్ ఎ.సత్యనారాయణ,జె.విశ్వేశ్వర రావు, ఎ.రాజారావు,కె.నాగ చిన్నారావు,ఎస్.కిరణ్, ఎం.సామ్యూల్ ,ఎన్ రాజా,బివిఎస్ఎన్ రాజు,పి.గాంధీ,ఎం.సత్యేంద్ర కుమార్, టి.అప్పారావు,ఆర్టిసి కంట్రోలర్ ఆర్ఎస్ నారాయణ పాల్గొన్నారు.

## వేద పాఠశాల నిర్మాణానికి విప్ బొలిశెట్టి విరాళం





తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శంకరమఠం వేద పాఠశాలను ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సందర్శించారు. చిన్నారుల మధ్య జరుగుతున్న పోటీ పరీక్షలను తిలకించారు. అనంతరం నిర్వాహకులకు పాఠశాల నిర్మాణ నిమిత్తం 35వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. వేద పండితులు బొలిశెట్టి శ్రీనివాస్‌కు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, బాబాయ్‌శర్మ పెద్ద సంఖ్య పురోహితులు లో పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం కోసం జిల్లాస్థాయి కమిటీ

– ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు,మేజర్ న్యూస్ : స్పెషల్ కోర్టు ఏలూరు వారి ఉత్తర్వులు, ప్రభుత్వ జి.వో. నెం.519, తేది 9.4.2025 మేరకు అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయడానికి జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా రిజిస్ట్రార్ ,డిపిఆర్ఓ, జిల్లా ఐటి అధికారి(డిఐవో ఎన్ఐసి), సిఐడి అధనపు ఎస్పీ, నగరపాలక సంస్థ ఏవో, ఏలూరు స్పెషల్ కోర్ట్ అగ్రిగోల్డ్ సంస్థ సూచించిన పేర్ల సీతారామ స్వామిని ఆథరైజ్డ్ మెంబరుగా జిల్లాస్థాయి కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సిఐడి అధనపు ఎస్పీ కమిటీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఏలూరు అర్బన్,ద్వారకాతిరుమల మండల తహశీల్దార్లు, జిల్లా స్థాయి కమిటీకి,పోలీస్, సిఐడి ధర్యాప్తు ఏజెన్సీల విచారణ సమయంలో వారికి సహకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కడ ఉన్నాయో పరిశీలించడం, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ నుండి భూముల విలువ సేకరించడం, అధీకృత సంస్థల నుండి సరసమైన మార్కెట్ ధర సేకరించడం, అగ్రిగోల్డ్ భూములు రెవిన్యూ రికార్డుల్లో మ్యూటేషన్ చేయడం, జిల్లాస్థాయి కమిటీ విధులుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మేధావులను ఆదర్శంగా తీసుకోవాలి



ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : ఎందరో మహనీయుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులు పసుమర్తి సూర్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ముదినేపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు 7వ రోజుకు చేరుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవితం , బాల్యం నుంచి చివరి వరకు ప్రధానిగా దేశానికి అందించిన విశిష్ట సేవలు వివరించారు. గ్రంథాలయ అధికారిణి యం శ్రీదేవి, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెన్షన్, జిపిఎఫ్

– ఎంపీ మహేష్ కుమార్‌కు విద్యుత్ ఉద్యోగుల సమితి సభ్యుల వినతి



ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెన్షన్, జిపిఎఫ్ వర్తింపచేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు విద్యుత్ ఉద్యోగుల జిపిఎఫ్ సాధన సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగుల జిపిఎఫ్ సాధన సమితి సభ్యులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పదవి విరమణ అనంతరం తమకు పెన్షన్ తో సహా ఇతర సౌకర్యాలు వర్తించకపోవడంతో ముదిమి వయసులో తాము ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యనుచట్టసభలో ప్రస్తావించి పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సమితి నాయకులు పాల్గొన్నారు.

# భూమి కోసం కుటుంబం ఆమరణ నిరాహార దీక్ష

– పట్టించుకోని హైకోర్టు ఆదేశాలు – చంపుతామంటూ బెదిరింపులు




బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : మాభూమి మాకు అప్పగించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం వద్ద భాష శ్యాం బాబు కుటుంబం సోమవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా భాష శ్యాం బాబు మాట్లాడుతూ మండలంలోని మర్రిగూడెం గ్రామంలో తమకు ఉన్న వ్యవసాయ భూమిలో తమను వ్యవసాయం చేసుకోకుండా గ్రామస్తులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబరు 415లో 10 ఎకరాల 58 సెంట్లు, 416లో 4 ఎకరాల 28 సెంట్లు, 417/1లో 8ఎకరాల 50 సెంట్లు మొత్తం 23 ఎకరాల 36 సెంట్లు భూమి తమకు ఉన్నట్లు తెలిపారు. హైకోర్టు ఆర్డర్లు ఉన్నతాసిల్దార్‌కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు మాకు చెందిన భూమి గయ్యాళ అని ప్రచారం చేస్తున్నారని గయ్యాళ అయితే పంచినామా ఎందుకు చేశారని శ్యామ్ ప్రశ్నించారు. మా భూమి సమస్యను పరిష్కరించేంత వరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూనే ఉంటామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి భూమిని తామే సాగు చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు మూడు సంవత్సరాల నుండి మర్రిగూడెం గ్రామస్తులు మా భూమి లోకి వచ్చి మాపై దౌర్జన్యం చేస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తాసిల్దారుకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇటీవలే గ్రామానికిచెందిన కొందరు తమను చంపు తామని బెదిరిస్తున్నారని అన్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నత అధికారులను కోరుతున్నారు.

## ప్రభుత్వపరంగా ఆదుకుంటాం : విప్ నాయకర్



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్: అధిక వర్షం, ఈదురు గాలుల వల్ల నష్టానికి గురైన రుస్తుంబాధ, సీతారామపురం సౌత్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సోమవారం పర్యటించారు. ఆదివారం ఉదయం అకాల వర్షం, ఈదురు గాలుల వల్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెద్దఎత్తున నష్టం సంభవించింది. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ, ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఇల్లు స్థలాలు లేనివారికి ప్రభుత్వం ద్వారా ఇళ్లను మంజూరు చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని శాఖల అధికారులను ఆదేశించారు. అంచనా అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు నివేదిక అందిస్తామని నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసైనికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విజయవాడ ప్రత్యేక కోర్టుకు మంత్రి రామానాయుడు

– ఆశ వర్కర్లకు సంఘీభావం తెలిపినందుకు
వైసిపి ప్రభుత్వం అరెస్ట్ చేసిన కేసు



పాలకొల్లు,మేజర్ న్యూస్ : విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు సోమవారం మంత్రి రామానాయుడు హాజరయ్యారు. 2019 ఆగస్టులో వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశ వర్కర్లకు న్యాయ పరంగా అండగా నిలిచిన మంత్రి రామానాయుడుతో పాటు పలువురు పార్టీ శ్రేణులు పైన నాడు అక్రమ కేసులు నమోదైన విషయం తెలిసిందే. అప్పటినుంచి గత ఐదేళ్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆనాడు తమ న్యాయమైన కోర్కెల సాధనకై తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఆశ వర్కర్లు వెళుతుండగా పాలకొల్లు రైల్వేస్టేషన్‌లో బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఎన్నడూ పోలీస్ స్టేషన్ గుమ్మం తొక్కని మహిళలు,గర్భిణీలను సైతం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విడిచిపెట్టకపోవడంతో వారి కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేశారు . పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశ వర్కర్లైన మహిళలకు కనీసం భోజనం సదుపాయంతో పాటు న్యాయ పరమైన సాయం అందించలేదు. ఆనాటి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన పై పోరాటం చేస్తున్న ఆనాటి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న రామానాయుడు పై నాడు అధికార పార్టీ ఒత్తిడితో పాలకొల్లు పోలీసులు అక్రమ కేసును బనాయించారు. ఈ నేపథ్యంలో మంత్రి రామానాయుడు కోర్టుకు హాజరు కావలసి వచ్చింది. ఈ సందర్భంగా తన కేసు విషయంగా ఇదే కోర్టుకు హాజరైన విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు కలిసినట్టు తెలిపారు.

## ఘనంగా మన కోసం - మనం 7వ వార్షికోత్సవం

– కిడ్నీ రోగికి ఆర్థిక సహాయం – వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



పాలకొల్లు/పోడూరు,మేజర్ న్యూస్ : సేవ చేయడంలో కలిగే సంతృప్తి వెలకట్టలేదని మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల పెద్దిరాజు అన్నారు. సోమవారం పోడూరు మండలం జిన్నూరు గ్రామం,పెదపేటలో సాయంత్రం 4 గంటలకు మనకోసం మనం 7వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ అధ్యక్షులు పడాల పెద్దిరాజు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా మనకోసం మనం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, సంస్థ విజయవంతంగా ముందుకు నడవడం, దాతల సమిష్టి సహకారంతో ప్రజలకు సేవ చేయగలగడం చాలా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థకు ఆర్థికంగా సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పడాల కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి మనిషి సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం సంస్థ తరపున పేద వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తదుపరి స్థానికంగా కిడ్నీ వ్యాధితో ఆరు నెలలుగా బాధ పడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన యజమాని రొక్కాల మాధవరావు ను పరామర్శించి రూ.5 వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కలిశెట్టి కనకరావు, దాసరి సూర్య నారాయణ,సిద్ధార్థసతివాడ పెద్దిరాజు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## టిడిపి నేత 'పారేపల్లి'ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి/ కొయ్యలగూడెం, మేజర్ న్యూస్ : టీడీపీ పార్టీ చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల గూడెంకి చెందిన పారేపల్లి రామారావుకు గుండెకు బైపాస్ సర్జరీ చేయడంతో సోమవారం వారి నివాసం వద్ద పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జిల్లా అధికార ప్రతినిధి గద్ద మణుగు రవి కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. వారికి ఇటీవల హార్ట్ సర్జరీ జరిగిన కారణంగా పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకు న్నారు. కూటమి నాయకులు తామ అంత అండగా ఉన్నాం అని వారికి ధైర్యం కల్పించిన చిర్రి బాలరాజు వీరితో పాటు కూటమి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శివపార్వతుల విగ్రహానికి శంకుస్థాపన చేసిన నాయకులు



కైకలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రం లోని ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో ఉండే అమ్మవారు పద్మాసన భంగిమలో ఆసీనులైనా శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారు. వెంగరాజుల కాలంలో నిర్మించిన అతి పురాతన దేవాలయం ఇక్కడ ఉంది. కొల్లేరు సరస్సు నడిబొడ్డున ఉన్న ఈ కొల్లేటికోట ప్రాంతం ప్రసిద్ధిగాంచిన శ్రీ పెద్దింట్లమ్మ వారి ఆలయం దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ అలయంలో 9 అడుగుల పైబడి విశాల నేత్రాలతో అత్యంత అద్భుతంగా దర్శనమిచ్చే అమ్మవారిని దర్శించేందుకు ఇతర రాష్ట్రాల నుండి ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చెయ్యాలని సంకల్పంతో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) వడ్డీ సాధికారక కన్వీనర్ భలే యేసు రాజు ఆధ్వర్యంలో అమ్మవారి గుడి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో 21 అడుగుల శివుడు పార్వతుల విగ్రహానికి శంకుస్థాపన చేసి పూజ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు. జనసేన వీర మహిళ తోట లక్ష్మీ . పెద్దింట్లమ్మ తల్లి గుడి సిబ్బంది ఈవో, గ్రామ సర్పంచ్ సముద్రుడు. తులసి పూర్ణచంద రావు (పూర్ణ )పుప్పాల సూర్య ప్రకాష్ .కమ్మిలి నాగరాజు. కొల్లేటికోట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షిల్టు తొలగింపుపై కౌన్సిల్లో వాదోపవాదాలు




**– కమిషనర్ తీరు బాగో లేదు : చైర్ పర్సన్ శ్రీ వెంకట రమణ**

**నరసాపురం,మేజర్న్యూస్:** పట్టణంలోని పలు డ్రైన్‌లలో సిల్ట్ తొలగింపు ప్రక్రియ ఆలస్యం కావడంతో సోమవారంజరిగిన అత్యవసర సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కేసరి గంగరాజు, సఖినేటిపల్లి సురేష్, కన్నా అధికారులను నిలదీశారు. చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. టెండర్ ప్రక్రియఖరారు చేయటానికి అధికారులకుఅభ్యంతరంఏమిటివర్షాలు వస్తున్నాయి. 40 లక్షలతో చేపట్టే పనులు పూర్తి కాకపోవటం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే సిల్ట్ తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలి. ఇంతవరకు టెండర్ కూడా పిలవక పోవడానికి కారణాలేంటని వారు ప్రశ్నించారు. పదేపదే ఇదే విషయమై మాట్లాడుతూ కాలయాపన చేయటం సరికాదని, ఇంతటితో ఈ విషయాన్ని వదిలిపెట్టాలని జనసేన కౌన్సిలర్లు కొప్పాడి కృష్ణవేణి, సురేష్, బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణలు అన్నారు. ఈ విషయమై కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ అజెండా తప్పుల తడకగా ఉన్నదని, ఇలా చేసినందుకు అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణం లోని డ్రైన్‌లకు, నేషనల్ హైవే పక్కనే నిర్మించిన డ్రైన్లకు అనుసంధానం చేశారా లేదా అని ఆయన ప్రశ్నించారు. అన్నిచోట్ల 2027లో జరిగే పుష్కరాల కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారని, ఇక్కడ మాత్రం పుష్కరాల ఊసే లేదని అన్నారు. అసలు పుష్కరాలు ఎలా నిర్వహించాలి, ఏమి కావాలి అనేదానిపై కౌన్సిల్లో చర్చకు తీసుకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ మాట్లాడుతూ అధికారులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాల చెప్పటం లేదని, కమిషనర్ తీరు బాగా లేదని అసహనం వ్యక్తం చేశారు. కమీషనర్ సమాధానం చెప్పవలసిన ప్రతి ప్రశ్నను కిందిస్థాయి ఉద్యోగులపై నెట్టి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని ఆమెఅన్నారు. పలు విషయాలపై ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ తదితరులు మాట్లాడారు.

## ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో పని కల్పించాలి




**పెంటపాడు, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో పనిచేసే ఉపాధి కూలీలకు కనీసం సంవత్సరానికి నెల రోజులు పని దినాలు కల్పించడం లేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెంటపాడు మండలంలో జట్లపాలెం, ఉమామహేశ్వరం, కస్పా పెంటపాడు, పెంటపాడు గ్రామాల్లో పని ప్రదేశంలో ఉపాధి కూలీలతో మాట్లాడారు.

లక్ష్మణరావు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో వ్యవసాయ పనులు ముగిసిన కూడా ఇప్పటివరకు చాలా గ్రామాలలో మండలాల్లో ఇప్పటికీ పనులు మొదలు పెట్టలేదని ఆయన అన్నారు. కూలీలంతా ఈ చట్టాన్ని కాపాడుకోవడం కోసం భవిష్యత్తులో పని దినాలు, కూలి రేట్లు, పనిముట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్, సమ్మర్ అలవేన్స్ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఫిర్యాదుదారుల వద్దకు వెల్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వద్దనున్న సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఆ ఫిర్యాదులకు సంబంధించిన అధికారులు ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్, సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# ప్రపంచ ఉద్యమ మార్గదర్శి కార్ల్ మార్క్స్

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక రచయిత, కార్మిక వర్గ పోరాటాల పితామహుడు, పెట్టుబడి గ్రంధ రచయిత కామ్రేడ్ కార్ల్ మార్క్స్ 207 వ జయంతి కార్యక్రమం ఆర్.ఆర్.పేట, స్ఫూర్తి భవన్ నందు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి, జోహార్ కార్ల్ మార్క్స్, సాధిస్తాం మార్క్స్ ఆశయాలను, అంటూ నినాదాలు ఇచ్చి నివాళులు అర్పించారు. అనంతరం డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడీ లేని అందరికీ సమాన అవకాశాలు కలిగి ఉండే సమాజం కోసం అనునిత్యం తపించి అటువంటి సమాజ నిర్మాణం కోసం తన సహచరుడు ఫ్రెడరిక్ ఎంగెల్స్ సహకారంతో కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను రచించి ప్రపంచ పెట్టుబడిదారుల వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప నాయకుడు కార్ల్ మార్క్స్ అని అన్నారు.

జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచ కార్మికులకు శ్రమ శక్తిని తెలియజేసి వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చిన గొప్ప వ్యక్తి కార్ల్ మార్క్స్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ, ఉప్పులూరి లక్ష్మి, భవాని,గొర్లి స్వాతి, యర్రా వెంకటేశ్వర రావు,మందా క్రాంతి కుమార్, పాతూరి నాగేశ్వర రావు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమిపై నమ్మకంతో వైసిపి నేతల వలసలు : విప్ బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:**కూటమి నాయకత్వంపై నమ్మకంతో వలసలు పెరుగుతున్నాయని, తమ నాయకులు, ప్రజాపాలకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి పరిపాలనకు ఆకర్షితులై కూటమి ప్రభుత్వానికి సహకరిస్తూ పార్టీలోకి వస్తున్న వారికి ఘన స్వాగతం పలుకుతామని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాడేపల్లిగూడెం రూరల్ మండలం పట్టింపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ జాంపల్లి సత్యవతి రాష్ట్ర ప్రభుత్వ విప్ ,శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా పల్లెలలో స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన కూటమి ప్రభుత్వానికి ఆకర్షితులై పలువురు వైసిపి ఎంపీటీసీ,జడ్పీటీసీలు గ్రామాభివృద్ధి కొరకు పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నార న్నారు. పార్టీలో చేరిన వారి హోదాకు తగిన గౌరవం వారికి దక్కుతుందని, ప్రోటోకాల్ ప్రకారం గౌరవం కల్పిస్తామని, గ్రామాభివృద్ధికి సర్పంచ్ ఎంపీటీసీ లు కలిసికట్టుగా పనిచేయాలని తెలియజేసి జాంపల్లి సత్యవతిని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం రూరల్ మండలం మండలఅధ్యక్షుడు అడపా ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, కామిశెట్టి శ్రీనివాసరావు, యంత్రపాటి పాటి రాజు, పిడుగు మోహన్ బ్రదర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ జవాబుదారితనమేది?

### జాడకోసం రైతుల ఇక్కట్లు !



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** రైతు వ్యవసాయక్షేత్రం ఇది. కార్యాలయ ఉనికిని కోల్పోతుంది. రైతులు వచ్చిన ఇతర పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చిన ఈదర్శనం చూస్తే కార్యాలయం ఎక్కడికైనా మార్చారా? అంటూ పరిసరాల్లో అడుగుతూ ఉంటారు. ముదినేపల్లి మండల పరిషత్ ప్రాంగణంలో ఉండే మండల వ్యవసాయం కార్యాలయ ధీనస్థితి ఇది. ఇక్కడ సిబ్బంది ఎవరో రైతన్నలకే ప్రశ్నార్థకంగా మారింది. లోనికి వెళ్లే ప్రదేశం పరిసరాలు చెత్తాచెదారాలతో నిండింది. బిల్డింగ్ పైన అధికారి ఛాంబర్ , కింద స్టోరేజీ సిబ్బంది ఉంటారు. ఎప్పుడొచ్చిన జవాబు చెప్పేవారు లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ పరిసరాలు చెత్తాచెదారాలు తుప్పలు అస్తవ్యస్తంగా పడి ఉండడంతో అల్లంత దూరాన చూసి ఇంటి ముఖం పడుతున్నామని రైతులు వాపోతున్నారు. కార్యాలయ పరిసరాలు తక్షణం శుభ్రపరిచి వచ్చే రైతులకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని వారు కోరుతున్నారు.

## వై.ఎస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులుగా స్టాలిన్




**యలమంచిలి,మేజర్ న్యూస్ :** వై. ఎస్. ఆర్. సి. యలమంచిలి మండల అధ్యక్షులుగా మండలంలోని చింత దిబ్బ గ్రామానికి చెందిన ఉచ్చుల స్టాలిన్ నియమితులయ్యారు. పార్టీ ఆఫీసులో సోమవారం అడవి పాలెంకు చెందినపలువురు. వై.ఎస్.ఆర్ సి పి. నాయకులు స్టాలిను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించాలి



**ఏలూరు,మేజర్‌స్యూస్ :** అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సోమవారం ఏలూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలు, ఈదురు గాలులు వలన వివిధ పంటలు దెబ్బతిని రైతాంగం నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం తడిచిపోయిందని చెప్పారు. మామిడి,జీడి మామిడి, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పొగాకు తదితర పంటలకు నష్టం జరిగిందన్నారు. పంటలకు జరిగిన నష్టాలను వెంటనే నమోదు చేయాలని కోరారు.

**– చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేయాలి –** చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలని, భూములు కోల్పోతున్న రైతాంగానికి పూర్తిస్థాయి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పనులు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**– కోకో రైతులను ఆదుకోవాలి –** కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించి కోకో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోకో రైతులు చేస్తున్న పోరాటానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని చెప్పారు.

**– ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలి –**ధాన్యం కొనుగోలు లక్ష్యంతో నిమిత్తం లేకుండా రైతులు,కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు గుండపనేని సురేష్, గుర్రం రాంబాబు,వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాల దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల ప్రసాద్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి మాల దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల వర ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం సమావేశం పాముల వరప్రసాద్ నివాసం వద్ద పోలుకొండ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. సంఘం సభ్యులు నూతన అధ్యక్షులుగా పాముల వరప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాముల వరప్రసాద్ మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ నూతన కమిటీలో కార్యదర్శిగా జెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా కోటపాటి రమేష్, ఉపాధ్యక్షులుగా పోలుకొండ నరసింహారావు, కోశాధికారిగా బట్టు లక్ష్మి తో పాటు మరో పదహారు మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంక్షేమ సంఘం ఏర్పాటుకు సహకారం అందించిన జిల్లా దాసు సంక్షేమ సంఘం పెద్దలు పల్లం రవికుమార్ జంగారెడ్డిగూడెం, నేలటూరి సత్యనారాయణ ద్వారకాతిరుమల, కోరం నరేష్ అచ్చన్నపాలెం వారికి నూతన సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యుల బీర రవి, గడ్డం వీరబాబు, గెడ్డం జనార్ధన్, ఉర్ల బాబి, పోలుకొండ నాగు, గెడ్డం పండు, బట్టు గోపి, కోరం చెన్నకేశవులు, భూషి మధు, చెటగోపం నరసింహ, దాస్యం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో న్యాయవాదుల సమావేశం



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండల న్యాయ సేవాధీకార సంస్థ అసంఘటిత రంగంలోని కార్మికులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం సరిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తున్న రోజువారీ కూలీలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్యానెల్ న్యాయవాదులు డి.నరసింహ రాజు, డి.చాముండేశ్వరి లు పాల్గొని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ – శ్రామ్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకుని కార్డు ను కలిగివుండాలన్నారు. ప్రమాద వశాత్తూ అనుకోని సంఘటనలు జరిగినప్పుడు నష్ట పరిహారం పొందడానికి ఈ – శ్రామ్ కార్డు ఉపయోగపడుతుందని వివరించారు. 14సం.లోపు పిల్లలచేత ఎటువంటి కూలీ పనిచేయించ కూడదని,బాలల చేత పని చేయించినచో తల్లిదండ్రులకు, యజమానికి కార్మిక చట్టం ద్వారా జరిమాన, జైల్ శిక్ష విధించవచ్చునన్నారు. న్యాయసేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎం.వెంకట లక్ష్మీ పతి , పి.ఎల్.వి ఎం. ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో గ్రామ కమిటీల పాత్ర కీలకం

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**



**పెదవేగి, మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం బాపిరాజు గూడెంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, గ్రామస్తుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలనుఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎంపిక చేశారు. బాపిరాజుగూడెం తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలో సభ్యులుగా మార్కండేయులు (అధ్యక్షులు), పి.కొండలు (ఉపాధ్యక్షులు), సుబ్బారావు ( ప్రధాన కార్యదర్శి), అంకారావు (కార్యదర్శి), నాగరాజు (కార్యదర్శి), మహేష్ (కార్యదర్శి), వేంకటేశ్వర రావు,ఏడు కొండలు,జోజీ, పూర్ణచంద్రరావు,ను టీడీపీ నాయకులు, గ్రామస్తుల సమక్షం లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎంపిక చేయటం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి తో పాటు గ్రామ సమస్యల పరిష్కారం పై కూడా గ్రామ కమిటీలు ప్రత్యేక కృషి చేయాలని, గ్రామాల్లోని సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి అదేవిధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలాగా కృషి చేయడంలో గ్రామ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రాట్నాలకుంట, రాయన్న పాలెం, విజయిరాయి, నడిపల్లి,కొండలరావు పాలెం గ్రామాల్లో సైతం గ్రామ కమిటీల నియామకంపై సోమవారం సాయంత్రం ఆయా గ్రామాల్లోని టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధాకర్,తాతా సత్యనారాయణ ,గారపాటి రామసీత , క్లస్టర్ ఇంచార్జ్ మంచినేని శ్రీనివాస్ ,గ్రామ సర్పంచ్ జోగి పెద పెంటయ్య ,ఎస్సీ సెల్ నాయకులు జమలయ్య సహా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి : ఎంఈఓ పుష్పరాజ్యం



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పంద నాగేంద్రత్రినాథ్, శాస్త్రవేత్త సుబ్బారావు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన వేసవి విజ్ఞాన తరగతులలోఎంఈఓ పుష్పరాజ్యం పాల్గొని పుస్తక సమీక్ష గురించి వివరించారు. బుక్ రీడింగ్ ఒక ఫ్రెండ్ లాగా అలవాటు చేసుకోవాలని,బుక్ రీడింగ్‌ని ప్రేమించాలన్నారు. పుస్తకంలో పీఠిక ను ముందుగా చదివి,టెక్స్ట్ బుక్ చదవాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి విజ్ఞాన తరగతులను సందర్శించి పిల్లలకు ఐక్యమత్యమే బలం,జడ్జి ఇద్దరు కొడుకులు కథలను చెప్పారు.డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ పిల్లలకు సింధుత అనే అమ్మాయి జీవిత కథను వివరించి, గ్రంథాలయం అనే తొలిమెట్టు ఎక్కితే జీవితంలో ఉన్నతమైన మెట్లు ఎక్కుతారని,పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి వివరించారు. డాక్టర్ అమ్మాజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బీజీబీఎస్ ఉమెన్స్ కాలేజ్ వారు పాల్గొని సెల్ ఫోన్స్ ప్రక్కన పెట్టి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు.ఈవి జ్ఞాన తరగతులలో యోగా క్లాసులు గెల్లి శ్రీనివాస్, సూర్యం బాబు, ప్రవీణ్, జీవన్,వీర్రాజు ,రాము గంగాదేవి ,దుర్గాభవాని, పావని విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఈ విజ్ఞాన తరగతులు నిర్వహిస్తామని గ్రేడ్ వన్ లైబ్రరీ యన్ కే జే ఎల్ ఎస్ కుమారి తెలిపారు.

## పిడుగు బారిన పడడం కన్నా - వర్షంలో తడవడం మిన్న

**– వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి**



**భీమవరం,మేజర్‌స్యూస్ :** పిడుగులు పడటం కారణంగా మరణాలు ఎక్కువగా సంభవిస్తు న్నాయని, వర్షం సమయంలో చెట్ల కింద ఎవరు నిలిచి ఉండరాదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా పడుతున్న పిడుగుల వలన ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని వీటినుండి రక్షణ పొందేందుకు ఎట్టి పరిస్థితుల్లో చెట్ల కింద నిలబడరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ భూముల్లో పనిచేసేవారు ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని, చెట్ల కింద నిలబడడం కన్నా బహిరంగ ప్రదేశంలో ఉంటేనే పిడుగుల నుండి రక్షించుకోగలుగుతామని తెలిపారు. పిడుగులు పడుతున్న సమయంలో సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడకూ డదని తెలిపారు. ఏ ఏ ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందో ముందస్తుగా వాతావరణ శాఖ ద్వారా సెల్ ఫోన్ సందేశాలను పంపడం జరుగుతుందని, సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయాలని మండల అధికారులకు సూచించారు. దీనికి అనుగుణంగా పిడుగులు సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేసేందుకు సచివాలయాల సిబ్బందిని కూడా వినియోగించాలన్నారు.

## పిజిఆర్ ఎస్‌లో 36 ఫిర్యాదులు : ఆర్డిఓ దాసి రాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని, సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధి వహించాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుండి వస్తున్న ప్రతి సమస్యపై లోతుగా పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. స్థలాలు, పొలాల సరిహద్దులు తదితర విషయాల పరిష్కారంలో ఇరుగుపొరుగు వారిని కూడా పిలిచి పరిష్కారం చూపించాలన్నారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో 36 ఫిర్యాదులు వచ్చాయని ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలి





**– ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు ఏలూరు రూరల్ మండలం పాలగుడెం గ్రామంలో అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ రూరల్ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనకబడిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని అన్నారు. అంతేకాకుండా పక్షపాతముగా వ్యవహరించ రాదని, పనికావాలని అడిగినవారికి పని కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ శ్రామికులకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని త్రాగునీరు, వైద్య సదుపాయము మొదలైనవి అందుబాటులో ఉంచాలని సూచించారు.కార్మికుల పిల్లలను తప్పనిసరిగా చదువులు నేర్పించాలని, మధ్యలో చదువులను ఆపివేసిన వారిని కార్మికులుగా మార్చరాదని స్పష్టం చేశారు. వారికి అవగాహన కల్పించి తిరిగి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య, మధ్యాహ్న భోజన పథకం, మొదలైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాయని సద్వినియోగం చేసుకుని బాలలకు ఉన్నత విద్య నేర్పించాలని సూచించారు. అలాగే ప్రతి కార్మికులు తమ వివరాలను ఈ-శ్రామ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవడం ద్వారా ఉచిత పథకాలను అనగా ఇన్సూరెన్స్, వైద్యం, ప్రధానమంత్రి ఆవాసనా యోజన మొదలైన పథకాలను పొందటంలో సులభతరం అవుతుందని అన్నారు. పల్లెలలో బాల్యవివాహాలు తరచుగా జరుగుతున్నాయి అధికారులు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పి.రత్నరాజు, వై.సత్యనారాయణ,అసిస్టెంటు ప్రాజెక్ట్ డైరెక్టరు విక్టర్, యంపిడివో సి.హెచ్. పద్మజ,గ్రామ సర్పంచి సునీత,క్రాఫ్ కోఆర్డినేటరు వినోద్,రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు : అఖండ అన్న సమారాధన



నర్సాపురం,మేజర్ న్యూస్ : ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన పట్టణంలోని శ్రీ ఎంబర్ మన్నారు స్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఏప్రిల్ 12 నుండి ఈ ఉత్సవాలు జరుగుతూ ఉన్నాయి. రథోత్సవం, తెప్పోత్సవం, గరుడ వాహన ఊరేగింపు, తమిళనాడు భక్తులు నాట్యం చేయటం, మాడ వీధుల్లో స్వామివారి ఊరేగింపు, కూచిపూడి నృత్యం తదితర వాటిని బ్రహ్మోత్సవాలలో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ప్రత్యేకతను ప్రత్యేక సదస్సుల ద్వారా భక్తులకు వివరించారు.వేలాది మంది భక్తులు ఉత్సవాలలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వంశపారంపర్య ధర్మ కర్త ప్రముఖ న్యాయవాది పుప్పాల వెంకట కృష్ణారావు, కార్యనిర్వహణ అధికారి ఆర్‌వివిఎస్ రామచంద్ర కుమార్, సిబ్బంది తంగేళ్ల వెంకటేశ్వరరావు పరిస్థితులను సమీక్షించారు. ప్రధాన అర్చకులు పెద్దింటి రామ్మోహన్ ఆచార్యులు కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం ఆఖరి రోజు కావడంతో ఆలయం సమీపంలో అఖండ అమ్మ సమారాధన ఏర్పాటు చేశారు. సుమారు 6వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు.

## మూడు గంటల వ్యవధిలో ఇద్దరు బాలికలను రక్షించిన పోలీసులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు రాసిన ఇద్దరు మైనర్ బాలికలు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన అగంతక వ్యక్తి మాటలు నమ్మి ఇంటి నుండి పరారైన ఘటన ఏలూరు నగరంలో చోటుచేసుకుంది. తప్పిపోయిన వీరిని 3 గంటల వ్యవధిలో ఏలూరు రెండో పట్టణ పోలీసులు తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన ఇద్దరు మైనర్ బాలికలు ప్రక్క ప్రక్క ఇళ్ళలో నివాసం ఉంటున్నారు.

వీరు ఇరువురు స్నేహితులుగా ఉన్నారు. వీరికి గత కొద్దిరోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో అగంతవు వ్యక్తి పరిచయమయ్యాడు దాంతో వారు సోమవారం ఇంటి నుండి పరారయ్యారు తమకు తెలిసిన వద్ద వాకబు చేసిన తల్లిదండ్రులు సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఏలూరు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి తప్పిపోయిన ఇద్దరు బాలికలను మూడు గంటల వ్యవధిలో తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చి వారికి అప్పగించారు అనంతరం తల్లిదండ్రులకు,బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ అగంతక వ్యక్తులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వారిని అది తక్కువ సమయంలో బృందాలుగా ఏర్పడి ఆచూకీ సాధించామని ఆయన తెలిపారు.

# కార్మికులకు కనీస వేతన సలహా బోర్డు నియమించాలి

**– ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏఐటియుసి దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన రామారావు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో బెంగళూరు నందు కార్మిక సంఘాలతో కనీస వేతనాలపై ఆల్ ఇండియా వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని అన్నారు డాక్టర్ అక్ట్రాయిడ్ కమిషన్ సిఫార్సులు ప్రకారం ఈరోజు ధర వరలకు అనుగుణంగా నెలకు 35వేలు జీతం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తదనంతరం గోవాలో జరిగిన ఏఐటియుసి జాతీయ కార్యవర్గంలో కనీస వేతనం 35వేలు కనీస వేతనం కోసం దేశవ్యాప్తంగా ధర్నాలు చేయాలని ఏఐటియుసి పిలుపు ఇచ్చిందన్నారు. 15 సంవత్సరాల నుండి కనీసం దేశంలో రాష్ట్రంలో కనీస వేతనాల సలహా బోర్డును ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కార్మికులు పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 4లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి కె.బుచ్చిబాబు,జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, జిల్లా నాయకులు పి.కిషోర్ మాట్లాడుతూ అనేక రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 12 నెలల నుండి బకాయిలు ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఏఐటియుసిఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు ,జిల్లా నాయకులు డి లక్ష్మణమూర్తి ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు,కార్యదర్శి కే విగ్నేష్ ,భజంత్రి శ్రీనివాస్ ,వి దత్తాత్రేయ, కే వసంతరావు ,ఏరియా నాయకులు కడుపు కన్నయ్య , బి జగన్నాధ రావుపి విజయ వినోద్‌సరిది సురేష్ కుమార్ జి, ఈశ్వరరావు ఎం మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవాలి

**– ఎకరాకు రూ.50 వేల నష్ట ప్రహరం చెల్లించాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.50 వేల నష్టపరి హారాన్ని తక్షణం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఈదురు గాలులు,ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షాల వలన ఉమ్మడి పశ్చిమ,తూర్పు గోదావరిజిల్లాలతో పాటు కృష్ణాజిల్లాలో అనేక చోట్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల టన్నుల ధాన్యం అకాల వర్షానికి తడిసిపోయిందని,ఈ నేపథ్యంలో తడిచిన,రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.మామిడి,జీడి మామిడి,అరటి, మొక్కజొన్న, కూరగాయలు,పొగాకు తదితర పంటలకు కూడా నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతాగానికి తక్షణం పంటల భీమా పథకాన్ని అమలు చేసి నష్టపరిహారం చెల్లించాలన్నారు. పిడుగుపాటుల వలన ఏలూరు జిల్లాలో ఇద్దరు వ్యక్తులు మరణించారని, వారి కుటుంబాలకు తక్షణం రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, అనేక చోట్ల చెట్లు కూలిపోయాయని దీనివలన విద్యుత్తుకు అంతరాయం ఏర్పడిందన్నారు.ప్రభుత్వం వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టి విద్యుత్ ను నిరాటంకంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం రక్షణ స్పందించి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయండి

**– జాయింట్ కలెక్టర్‌కి ఎంపీ మహేష్ కుమార్ సూచన**



**పోలవరం,మేజర్ న్యూస్ :** రబీ సీజన్లో భాగంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు సోమవారం బయలుదేరిన ఎంపీ మార్గమధ్యలో గూటాల, పట్టిసం వద్ద రహదారిపై ఆరబోసిన రాశులను ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు.

రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లక్ష్యం మేరకు దాన్ని సేకరణ పూర్తయిందని అధికారులు చెబుతున్నారని, తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఫోన్ చేసి రైతుల సమస్యలు వివరించారు.వ్యవసాయ శాఖ అధికారి అందుబాటులో ఉండటం లేదని పలు రైతులు ఎంపీకి ఫిర్యాదు చేశారు.ఎంపీ వ్యవసాయ శాఖ అధికారికి ఫోన్ చేసి బాధ్యతగా పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పట్టిసం సమీపంలో రహదారి పక్కన ఆరబోసిన మొక్కజొన్న కండెలను పరిశీలించిన ఎంపీ రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న కండెలు ఆరబెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు.మొక్కజొన్న కండెలు ఆరబోసేందుకు ఫ్లాట్ ఫారంలు, గోదాముల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఎంపీ సూచించారు

